# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 09, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## సీతారామ ప్రాజెక్టు నీటితో ప్రజల

# కాళ్లు కడుగుతా..

### బూడిదంపాడు వాసులకు తుమ్మల అభయం

### నగరంలో తుమ్మలకు అపూర్వ స్వాగతం..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సాయంత్రం ఖమ్మం పట్టణం లోని వన్ టౌన్ ప్రాంత చెరువు బ్రదర్ , తుమ్మల గడ్డ, ప్రాంతాలలో స్థానిక మహిళలు,యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ జన సమూహం నడుమ తుమ్మల గారిని స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలగడ్డ ప్రాంతంలో ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో భారీ వర్షం కురిసింది. అంతటి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా జన ఉత్సాహాన్ని చూసి తుమ్మల గారు వర్షంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ.. ఇంతటి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నాకోసం వచ్చిన మహిళ అమ్మ తల్లులకు స్థానిక ప్రజలకు మిగతా 2లో..








## మీ ముందు తరానికి

# బాటలు వేసేవాడిని..

- యువతకు ఉద్యోగ కల్పనకు, ఉన్నత శిఖరాలకు చేర్చే బాధ్యత నాదే..
- కళాశాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా యువతకు, భవిష్యత్ తరాలకు బాటలు వేసే బాధ్యత నాదే అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కృష్ణ అధ్వర్యం లో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వారి కోసమే ప్రత్యేకంగా కేసీఅర్ గారు, కేసీఅర్ గారి సహకారంతో ఐటి హబ్ స్థాపించి నేడు వందల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది అన్నారు. ఇక్కడ యువతకు ఐటి రంగంలో ఉద్యోగాలు మిగతా 2లో..



# సీపీఐకి భారీషాక్

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొత్తగూడెం సీపీఐ కౌన్సిలర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్



## సీతారామ ప్రాజెక్టు నీటితో ప్రజల

# కాళ్లు కడుగుతా..

(మొదటిపేజీ తరువాయి..)

కృతజ్ఞతలు తెలిపారు. నేను వచ్చిన సమయంలో వర్షం వస్తున్నది వర్షం రావడం శుభ సూచకం అని అంటారు కాబట్టి.. రాబోయే 20 రోజులు ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ ఏమాత్రం తగ్గేదే లేదన్నట్టుగా కాంగ్రెస్ పార్టీని దీవించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. సోనియా గాంధీ గారు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో ఎక్కువ శాతం మహిళలకే లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా కిషోర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు వడ్డె బోయిన నరసింహారావు, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జావిద్, సీనియర్ నాయకులు జంజీరాల రాజేష్, దీపక్ చౌదరి గారు, వాహబ్, చోటే బాబా, మియా భాయ్, మహమ్మద్ తో పాటు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నగరంలో తుమ్మలకు అపూర్వ స్వాగతం**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: సాయంత్రం రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో



పాల్గొన్న మాజి మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా నిర్వహించిన బారి ర్యాలీలో ప్రజలు పెద్ద యెత్తున పాల్గొన్నారు, హాజరైన ప్రజలను ఉద్దేశించి తుమ్మల మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా చేసినపుడు ఈ గ్రామంలో నడిమి డొంక రోడ్డు,దాసరి కుంట రోడ్డు, భూడిదమ్మ కుంట రోడ్డు మంజూరీ చేశాను, దానితో పాటు రఘునాథపాలెం మండలంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు అందించే ఉద్దేశంతో ముప్పై కోట్ల రూపాయలతో బుగ్గవాగు ప్రాజెక్ట్ శాంక్షన్ చేయిస్తే పది సంవత్సరాల నుండి తట్టెడు మట్టి కూడా పోయకుండా ముప్పై కోట్ల రూపాయలు మింగేశారు, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో మండల ప్రజల కాళ్ళు కడుగుతానని అనారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ తుమ్మలపల్లి నరసింహారావు,నల్లమోతు వెంకటేశ్వర్లు,అంగడాల నర్సింహారావు, దిరిశాల చిన వెంకటేశ్వర్లు,మాటెటి శ్రీను కల్యానపు నర్సయ్య,కూరపాటి మధు,కే.మధు,ఏ.నర్సింహావు, మందా గోపి,బొడా దుర్గ,జి.రామకృష్ణ,వల్లభనేని నర్సింహారావు,తుమ్మల నర్సింహారావు,కెలోత్ రామారావు,కెలోత్ సురేష్,నామా ప్రశాంత్, కలక ఫ్రాన్సీస్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రముఖులను కలిసిన డా.తెల్లం



భద్రాచలం, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ భద్రాచలంలో వివిధ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ గారు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణం మద్దతు తెలిపిన ఇండస్ట్రీ యూనియన్ సభ్యులు.. నారాయణ రావు గారి అధ్యక్షతన ఇండస్ట్రీ యూనియన్ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఇండస్ట్రీ ఏరియా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ గారు.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.

భద్రాచలం పట్టణంలో సుబ్బరాజు గారిని, శ్రీదర్ వర్మ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు, భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావు గారు బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని వారిని కోరారు. భద్రాచలం పట్టణంలో ప్రముఖ వ్యాపారి రేపాక రాంబాబు గారి నివాసంలో వివిధ వ్యాపార వర్గాల సభ్యులను కలసి భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యాపార వర్గాలను వారు మద్దతు కోరారు. భద్రాచలం టౌన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ బంధు వెంకటేశ్వ రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో పాల్గొని, బిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరిన ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధు సూదన్.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకటరావు విజయంతో భద్రాచలం నియోజ వర్గ అభివృద్ధి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సభ్యుల చిరుకాల ఆకాంక్ష అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాలుపంచుకున్నారు.



## మీ ముందు తరానికి

# బాటలు వేసేవాడిని..

(మొదటిపేజీ తరువాయి..)

రావాలని ఇక్కడ ఐటీ హబ్ నిర్మించి అందులో దాదాపు 20 కంపెనీలను ఒప్పించి, మెప్పించి తీసుకొచ్చి ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల అధ్వర్యంలో వివిధ కంపెనీలను ఇక్కడికి తీసుకొచ్చి క్యాంపస్ ప్లేస్మెంట్స్ కల్పించి వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ అవగానే ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరం నాటికి మన ఐటి ఎగుమతులు 57 వేల కోట్లు కాగా నేడు.. 2.40 లక్షల కోట్ల ఎగుమతుల స్థాయికి మనం చేరుకున్నామని ఇదంత ఐటి శాఖ మంత్రి కేసీఆర్ గారి విజన్ తోనే సాధ్యమైంది అని అన్నారు. ఐటి రంగంలో నేడు మన రాష్ట్రం బెంగళూరు ను కూడా దాటి పోతున్నదంటే మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితమే అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా యువతకు హైద్రాబాద్, బెంగళూరు స్థాయికి ఐటి ఉద్యోగాలు ఇక్కడ పొందాలని నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాదే సంకల్పించానని పేర్కొన్నారు. మీకు, మీ తరువాత తరానికి మంచి ఖమ్మం ఇవ్వాలనే మంచి ఆలోచనతో, తపనతో శక్తి యుక్తి ఉన్న వాడిని మీరు ఎన్నుకోవాలని కోరారు. మనకు, మన భవిష్యత్ తరాలకు మంచి పాలన, మంచి ఖమ్మం ను అందుకోవాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐకి భారీషాక్..

కొత్తగూడెం, నవంబర్, 7:

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సిద్ధాంతాలు, కెసిఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వనమా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ రథసారధిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం యావత్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు నచ్చి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లుగా వారు ప్రకటించారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారు రాజకీయాలకు అతీతంగా నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనులు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చే వారి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని వారి సారధ్యంలో కొత్తగూడెంలో మా వార్డుల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి ,కౌన్సిలర్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాసరెడ్డి , ఒకటో వార్డు కౌన్సిలర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోయిన విజయ్ కుమార్, 18 వ వార్డు కౌన్సిలర్ పి. సత్యనారాయణ చారి, 16 వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ,30 వ వార్డు కౌన్సిలర్ నేరేళ్ల సమైక్య మరియు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఐటియుసి పట్టణ కన్వీనర్ పిడుగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తుమ్మల నామినేషన్ దాఖలు

ఖమ్మం, కెరటం న్యూస్




ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర మాజి మంత్రి తుమ్మల నాగే శ్వరరావు తరఫున కాంగ్రెస్ నేతలు బుధ వారం నామినే షన్ దాఖలు చేశారు. నామి నేషన్‌తో పాటు 'బి' ఫామ్ సైతం సమర్పిం చారు. ఖమ్మం నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు జావేద్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవ ర్గం కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ పిఏసిఎస్ ప్రెసిడెంట్ ఎలగొండ స్వామి, న్యాయవాది రత్నాకర్ రావు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తుమ్మల తరఫున నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## వరుణ్ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల యుగేందర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అమెరికాలోని ఇండియానా స్టేట్ దుండగుడి చేతిలో కత్తిపోట్లకు గురై మరణించిన ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన పుచ్చా రామ్మూర్తి కుమారుడు పుచ్ఛా వరుణ్ తేజ్ కుటుంబాన్ని మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ వరుణ్ తేజ్ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆ కుటుంబానికి వరుణ్ తేజ్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మదన్‌లాల్ గెలుపునకు గడపగడపకు బీఆర్ఎస్

**వైరా, కెరటం న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డులో గురువారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కేసిఆర్ భరోసా తో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు కేసిఆర్ సంక్షేమం గురించి వివరిస్తూ తెలంగాణ రాకముందు ఏ విధంగా అభివృద్ధి ఉంది ,తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు .కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోత్ మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్,మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దోంతేబోయన వెంకటేశ్వర్లు, నూకల వాసు,మరికంటి శివ,ఏదునురి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,ఉంద్ర శ్యామ్ బాబు,తాడికమళ్ళ నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు,చింతలపూడి వెంకటేశ్వరరావు,దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బారావు,ఉయ్యూరి రమ క్రిష్ణా, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మదుపల్లి క్రిష్ణా, వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ పాల్గొన్నారు.



# బానోత్ మదన్‌లాల్ నామినేషన్ విజయవంతం చేయండి

**వైరా, కెరటం న్యూస్**

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ శుక్రవారం వైరా లో నామినేషన్ దాఖలు చేస్తున్నారు అని బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అన్నారు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమంలో వైరా కొనిజర్ల ఏన్కురు జూలూరుపాడు కారేపల్లి మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 11 గంటలకు వైరా లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, మధ్యాహ్నం రెండు గంటలకు మదన్ లాల్ నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,జడ్పీటీసీ నంబురి కనకదుర్గ,,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్,మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దోంతేబోయన వెంకటేశ్వర్లు,నూకల వాసు,మరికంటి శివ,ఏదునురి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,తాడికమళ్ళ నాగేశ్వరరావు,సాదం రామారావు,దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బా రావు, ఉయ్యూరి రమ క్రిష్ణా, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మదుపల్లి క్రిష్ణా, వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహితంగా ఉండే కాంగ్రెస్‌ని గెలిపించాలి

- గ్రూపులకు అతీతంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడాలి
- సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మధిర నియోజకవర్గంలోని మండలంలో రాజకీయ ప్రచారాలు వేడెక్కనున్నాయి. బుధవారం సీఎల్ పీ నేత, మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సందర్శించి ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలు గడప గడపకు వెళ్లి ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రూపులకు అతీతంగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలన్నారు. బోనకల్ మండలంలో అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన పథకాలను ఓటర్లకు వివరించాలన్నారు. ప్రజాహితంగా ఉండే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కల సహకారం చేసిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం కోసం కాంగ్రెస్ ను బలపరచాలన్నారు. కాంగ్రెస్ గెలుపునకు మహిళలే రథసారథులని ఇందిరమ్మ రాజ్యం కోసం మహిళలు కదంతొక్కాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్త ఈ ఎన్నికల్లో సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. నేడు మధిరలో జరిగే నామినేషన్ కార్యక్రమం అనంతరం సివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు కార్యకర్తలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని టిడిపి, సిపిఐ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, డిసిసి జిల్లా కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, జానకిపురం, చిరునోముల, చొప్పకట్లపాలెం, సర్పంచ్ లు చిలక వెంకటేశ్వర్లు, ములకారపు రవికుమార్, యర్రంశెట్టి సుబ్బారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య భద్రునాయక్, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, గంగుల గోపి, మరీదు శ్రీనివాసరావు కనగాల లక్ష్మీనారాయణ, తోటకూర వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, బీరెల్లి వాసు, బీరెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి నామినేషన్‌ను విజయవంతం చేయండి: సీపీఐ

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజవర్గ శాసనసభ ఎన్నికకు కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్న మల్లు భట్టీవిక్రమార్క నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి ఒప్పందానికి కట్టుబడి పొత్తులో పనిచేస్తున్నామన్నారు. పొత్తులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసే మల్లు భట్టివిక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 9న జరిగే భట్టీ విక్రమార్క నామినేషన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న సిపిఐ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, వల్లెబోయిన భద్రం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు భారీ షాక్

**- రజక సేవా సంఘం జిల్లా నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య బిఆర్ఎస్ కు రాజీనామా**

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**

తెలంగాణ రజక సేవా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో తను చేసిన సేవలను నాయకులు గుర్తించక, బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసిన నన్ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచడం తను చేసిన నేరం ఏమిటని , నాయకుల విధి విధానాలు నచ్చక బిఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు తమ అనుచరులతో కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి 100 కుటుంబాలు

**కెరటం న్యూస్, నవంబర్ 8 దుమ్ముగూడెం:**



దుమ్ముగూడెం మండల పరిధి కొత్తూరు గ్రామంకి చెందిన 100 కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాయి బుధవారం భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా తెల్లం. వెంకట్రావ్ , మండల అధ్యక్షులు అన్నే.సత్య నారాయణమూర్తి (సత్యాలు) బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జి మానే రామకృష్ణ సమక్షంలో పార్టీలోకి చేరగా వారికి గులాబి రంగు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బి ఆర్ ఎస్ వాటిలో చేరుతున్నట్లు పార్టీలో పిసోడి. ముత్తయ్య (పటేల్ ) గడ్డం. సమ్మయ్య (ఉప సర్పంచ్ ) కట్టం. నాగరాజు (యువజన నాయకుడు ) దొబ్బిడి. రాజులు కట్టం. రాము పాయం. వెంకటేష్. కుర్సం. రాముడు.కుర్సం. ప్రసాద్.పాయం. చిన్న వెంకటే ష్ సోడి. సురేష్.పిసోడి. పెంటయ్య పాయం. భీమరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాయం.వెంకటేష్,తోట. రమేష్, తాళ్ల రమేష్ గౌడ్, ఎండీ. నవాబ్,ఉబ్బ వేణు, సర్పంచ్ సరియం. సీతారామయ్య, కల్లూరి. ఆదినారయణ,ఉబ్బ. సంపత్,ఉబ్బ. బాలకృష్ణ, ఉబ్బ. చంటిబాబు,చిన్న బాబు, రాజు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం పరికరాలు చోరీ

**కెరటం న్యూస్ నవంబర్ 8 దుమ్ముగూడెం:**

పెద్ద నల్లబల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సంగెం గ్రామశివారుల్లో చిన్న గుబ్బలమంగి వాగు ఒడ్డున వున్న ఎత్తిపోతల పథకం కి సంభందించిన మోటార్ ప్యానెల్ బోర్డ్ బాక్స్ ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు అపాలనకు గురైన ఎత్తిపోతల పథకం పరికరాల విలువ సుమారు 10 వేల రూపాయలు ఉంటుందని పెద్దనల్లబల్లి గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రావు (శివాజీ) తెలిపారు ఆ ప్రాంత రైతులు ఎత్తిపోతల పథకం పరికరాలు అపహరణకు గురైన విషయాన్ని ఆయనకు తెలపడంతో రైతులతో వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన ఎత్తిపోతల పథకం పరికరాలు అపారనకు గురైందని నిర్ధారించుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు దుమ్ముగూడెం ఎస్ఐ కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇదిలా ఉండగా ఎత్తిపోతల పథకం పరికరాలను అపహరించారన్నా అనుమానంతో పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# కమ్మ మహాజన సంఘం సమావేశంలో పాల్గొన్న పువ్వాడ



**ఖమ్మం-కెరటం న్యూస్:**

ఖమ్మం నగరం 25, 39 డివిజన్ కార్పొరేటర్ లు చంద్రకళా వెంకట్, మదూరి ప్రసాద్ సంయుక్త అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ జీ అభ్యర్ధి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం నగరం సీక్వెల్ ఫంక్షన్ హాల్ అధ్వర్యంలో కమ్మ మహాజన సంఘం సన్మాన మహోత్సవ సభలో ఖమ్మం అభ్యర్ధి పువ్వాడ అజయ్ కామెంట్స్.. మనమంతా ఐక్యమత్యంగా ఉన్నాం. అది తెలంగాణ రాష్ట్రానికి తెలియాలి. ఖమ్మం జిల్లా మొదట కమ్యూనిస్ట్ లకు కంచుకోట అయినా, పోను పోను టీడీపీ కి కంచుకోటగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కోనేరు నాగేశ్వరరావు శాసన సభ్యులుగా ఉండి మంత్రిగా పని చేశారు. తెలంగాణా నుంచి మన సామాజిక వర్గం నుండి కేంద్ర మంత్రులు గా పని చేశారు. కానీ ప్రభుత్వంలో నామా నాగేశ్వరరావు గారికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది కేసీఅర్ గారి వల్లే.. అప్పుడు కొందరి స్వార్ధ్యంతో ఆయన స్వల్ప తేడాతో ఓడిపోయారు, అవకాశం చేజారింది. కానీ కేసీఅర్ గారు మళ్ళీ మంచి అవకాశం కల్పించి ఎంపి ని చేశారు.

మన సామాజిక వర్గం నుండి ఎవ్వరూ రాజకీయాల్లో ఎడకూడదని కొందరి కుట్ర చేస్తున్నారు. 2014 లో మేము ఇద్దరం ప్రత్యర్థులుగా పోటీ చేశాం, కానీ సోదర భావంతో ఉన్నాం. ఈ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది చైర్మన్ లు అయ్యారు, ఎక్స్పైర్ లేని చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు గారు ఉన్నాయి. గతంలో కొందరు ఇందిరా గాంధీ, ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కుట్రతో ఉండనివ్వలేదు. తదుపరి ఎన్టీఆర్ గారు తిరిగి ఎన్నికలకు వెళ్తే ఆయన అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. కాషయ్య నన్ను ఒక విద్యార్థిని కూర్చొబెట్టినట్లు కూర్చోబెట్టి వివరాలు అన్ని చెప్పారు. కాషయ్య గారి విగ్రహాన్ని కాంస్య విగ్రహాన్ని పెట్టాలి అనుకున్నాం. మొన్న లకారం ట్యాంక్ బండ్ లోని %చీ=% పార్క్ నందు నిర్వహించిన డ్రోన్ షో లో ఎన్టిఆర్ ను చూస్తే జంగానే ఆయన్ను చూసినట్లు అనిపించింది.

చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు. పక్క రాష్ట్రంలో ఉన్న పరిపాలనలో మనవారు ఇబ్బంది పడుతున్నారు. కేసిఆర్ మన వారి పట్ల నిబద్ధతతో పని చేస్తారు. అది ఆచరణలో కూడా చేసి చూపించారు. మనకు కేసీఅర్ గారు ప్రభుత్వంలో సముచిత స్థానం ఉంది. ఖమ్మం జిల్లా ప్రధాన వ్యాపారం గ్రానైట్ పరిశ్రమ.. ఇందులోనూ మన వారే ముందంజలో ఉన్నారు. బసవతాం ✓కం క్యాన్సర్ హాస్పిటల్ కు ఉన్న టాక్స్ చెల్లింపులో సైతం సీఎం కెసిఆర్ రాయితీలు ఇచ్చారు. సీఎం కెసిఆర్ ఎప్పుడు చెప్తుంటారు నేను ఎన్టీఆర్ శిష్యుడిని అని.



దయచేసి విజ్ఞులందరూ ఆలోచించి ఓటు వేయండి, లేదా మన సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూటమి నుండి మన సామాజిక వర్గానికి ఒక్క సీట్ కేటాయించ లేదు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలి. చంద్రబాబు నాయుడు కు ఎప్పుడైనా సమస్య వస్తె వ్యక్తిగా స్పందించాలి, ఆ విషయంలో నేను ముందున్నాను. చంద్రబాబు గారి అరెస్ట్ ను నన్ను ధైర్యంగా ఖండించాను. తర్వాతే చాలా మంది ముందుకు వచ్చారు. మనం ఎవరు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి, వారితో మనకు ఉన్న బంధుత్వం వదులుకోలేం కదా.. ఎవరి చేతుల్లో మనం, మన పిల్లల భవిష్యత్ మంచిగా ఉంటుందో ఆలోచించి ఓటు వేయాలి. ఖమ్మం నియోజక వర్గం ఒక్కటే కాదు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మనది బలమైన సామాజికవర్గం, విజ్ఞతతో ఆలోచించండి. ఎన్నుకోండి. నేను మీ బిడ్డగా ఇక్కడే పుట్టాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే ఉంటాను నన్ను మరోసారి ఆశీర్వదించండి.

**ఖమ్మం అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**
**ఎంపీ నామా నాగేశ్వరరావు కామెంట్స్**

సభలో పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేసినందుకు సంతోషం. ఎన్టీఆర్, కాషయ్యలు మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరం. చంద్రబాబు నాయుడు అన్ని విధాల నాకు చాలా అండగా ఉన్నారు.
ఎన్టీఆర్ నుండి మొదలు పెట్టీ ఇప్పటి వరకు మనమంతా అన్ని రంగాల్లో ముందున్నాం. మనం ముందు ఉండటమే కాకుండా మన సామాజిక వర్గం వారిని ముందుకు తీసుకుని వెళ్ళాం. రామోజీరావు ను అరెస్ట్ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం కుట్ర పన్నితే దానిని సీఎం కెసిఆర్ అడ్డుకున్నారు. హాస్పిటల్ లో మనమంతా మొదటి స్థానంలో ఉన్నాం, చిత్ర పరిశ్రమలో సైతం మనం మొదటి స్థానంలో ఉన్నాం దానికి కారణం సీఎం కెసిఆర్ గారే. ఖమ్మం కు ఒక చరిత్ర ఉంది, కాశయ్య చనిపోయారు మనల్ని ఏకం చేసి ముందంజలో ఉంచేందుకు ఆయన ఎంతో తాపత్రయ పడేవారు. మీ అందరి ఆశీర్వాదం వల్లనే రెండు సార్లు నన్ను గెలిపించి పార్లమెంట్ కు పంపించారు. ఆ నాడు ఎన్టీఆర్ తర్వాత మనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఇదే ప్రథమం. అందులో భాగంగానే సీఎం కెసిఆర్ పువ్వాడ అజయ్ కు మంత్రి పదవి ఇచ్చారు. కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరిగిన మాట వాస్తవమే రానున్న రోజుల్లో అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం. తెలంగాణ రాష్ట్రం కమ్మ సంఘానికి సురక్షితమైన ప్రాంతం, కావున అంతా ఆలోచించి ఓటు వేయండి. ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి పువ్వాడ అజయ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి. కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రముఖులు, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, గోళ్ల చంద్రకళా వెంకట్, మాజీ ఏఎంసి చైర్మన్ లక్ష్మీప్రసన్న సాయికిరణ్, గడ్డం త్రిలోక్, మెహబూబ్ అలీ, విజయ కుమారి ఉన్నారు.



# బీఆర్ఎస్‌కు షాక్

## కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గంలో రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ హవా.. చేరికలతో కాంగ్రెస్ పార్టీకి కుటుంబాలు హస్తం పార్టీలో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్కక సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్ ఖమ్మం పాడు గ్రామంలో మువ్వా వెంకయ్య బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలకి ఆకర్షితులై బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీఎల్పీమల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా మల్లు నందినివిక్రమార్క గారు మాట్లాడుతూ 6 గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి రైతులకు,కౌలు రైతులకు 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12 వేలు,గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్,ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు,గ్యాస్ ధర 500రూపాయలకు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని తెలిపారు.రానున్న ఎన్నికల్లో భట్టివిక్రమార్క గారి హస్తం గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# భట్టితో టీడీపీ మండల కమిటీ భేటీ

- తమకు మద్దతు ఇవ్వాలని కోరిన బట్టి
- సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలి

**బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:**

అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క తెలుగుదేశం నాయకులను కోరారు. బుధవారం బోనకల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన మల్లు భట్టి విక్రమార్క ఈ ఎన్నికలలో తనకు మద్దతు తెలుపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ నాయకులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఇరు పార్టీ నాయకులు కలిసి గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ వెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు సాగర్ నీరు రాక మిరప తోటలు, వరి పంట, పత్తి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయని బట్టి విక్రమార్క దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఎన్. ఎస్.పి. అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ ల ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

